# **<u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>**

**పత్రికా ప్రకటన**. తేదీ.**<u>11.06.2025.</u>**

**<u>వాహన దారులు అందరూ తప్పనిసరిగా మోటార్ వాహనాలు చట్టం రూల్స్ పాటించి తమ వాహనమును నడపవలెను – లేనియెడల జరిమానా విధించబడును</u>**

విజయవాడ నగరములో ద్విచక్ర వాహనములు, ఆటోలు, కార్లు మరియు ఇతర వాహనములు నడుపు వారు, తమ వాహనమునకు నెంబర్ ప్లేట్ సరిగా కనపడకుండా నిమ్మకాయలు, పోస్టర్లు అడ్డు పెడుతున్నారు అలాగే కొంతమంది వాహన చట్టం రూల్స్ కు విరుద్ధంగా నెంబర్ ప్లేట్ లను మార్చి ఇష్టం వచ్చినట్లు అక్షరాలను చిన్నవి, పెద్దవి చేసి వాహనమునకు బిగించడం, హీరోలు మరియు ఇతర బొమ్మలను వేయడం చేస్తున్నారు. ద్విచక్ర వాహనం నడుపు వారు హెల్మెట్ లను తలకు పెట్టుకోకుండా బండికి ముందువైపు పెట్రోల్ ట్యాంక్ మీద వెనకవైపు తగిలించు కొని వాహనమును నడుపుచున్నారు. అలాగే కొంతమంది వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ ల వద్ద స్టాప్ లైన్ దాటి ముందుకు వెళ్ళి తమ వాహనములను నిలిపి సిగ్నల్ జంప్ చేయు చున్నారు. కొంతమంది వాహన దారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ తమవాహనములను నడుపుచున్నారు. కొంతమంది వాహనదారులు ట్రిపుల్ రైడ్, రాంగ్ సైడ్ డ్రైవ్ మరియు రాంగ్ పార్కింగ్ చేయుచున్నారు.

పై విధముగా మోటార్ చట్టం రూల్స్ ను అధికమించి వాహనము నడుపు వారికి ట్రాఫిక్ జంక్షన్ ల వద్ద CC కెమెరాల ద్వారా ఫోటోలు తీసి సదరు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వారికి తేది **<u>01-06-2025</u>** నుండి **<u>10-06-2025</u>** వరకు 751 కేసులు నమోదు చేసి రు. 7,85,355/- జరిమానా విధించడమైనది.

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గౌరవ శ్రీ ఎస్. వి. రాజశేఖర బాబు, ఐ.పి.యస్ వారి సూచనల మేరకు విజయవాడ నగరములో అన్ని ట్రాఫిక్ జంక్షన్ల వద్ద CC కెమెరాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను పర్యవేక్షిస్తునారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వారికి పై విధముగా జరిమానా విధించడం జరుగును, కావున వాహన దారులు అందరూ తప్పనిసరిగా మోటార్ వాహనాలు చట్టం రూల్స్ పాటించి తమ వాహనమును నడపవలసినదిగా ట్రాఫిక్ అదనపు డి.సి.పి శ్రీ ఎ.వి.ఎల్ ప్రసన్న కుమార్ గారు తెలియపరుచుచున్నారు.

* * *